గ్లకోమా పట్ల అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న డాక్టర్ మోదిని

మెహిదీపట్నం మార్చి 8 : ఎలాంటి లక్షణాలు లేకుండా కంటి చూపును హరించే గ్లకోమా వ్యాధితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెహిదీపట్నం సరోజిని దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని అన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి మెహదీపట్నం సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో గ్లకోమా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. శనివారం ఆమె ఆసుపత్రిలో గ్లకోమా హెడ్ డాక్టర్ వెంకటరత్నంతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటిలో ఎలాంటి లక్షణాలు లేకుండా కంటి చూపు హరించే ప్రమాదకరమైన వ్యాధి అని, 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ వారోత్సవాలను ఆస్పత్రి ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు

బోర్ వెల్ పనులు ప్రారంభం

మెహిదీపట్నం : కార్వాన్ నియోజకవర్గం కాకతీయ నగర్ డివిజన్ ఫ్లోర్ మిల్ వద్ద ఉన్న హిందూ స్మశాన వాటికలో నూతన బోర్వెల్ పనులను ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యేను స్థానిక నాయకులు జనార్దన్, నర్సింగ్ రావు శాలువా కప్పి సన్మానించారు.

అధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 8 : మూడు నెలల కోసారి నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ విశ్వప్రసాద్ వెల్లడించారు. మహిళాదినోత్సవం సందర్భంగా మహిళా జడ్జిలకు శుభాకాంక్షలు తెలిపారు. కక్షిదారులకు పోలీస్ స్టేషన్ల వారీగా కౌన్సెలింగ్ నిర్వహించి, కేసులను తొలగించుకునేందుకు ప్రోత్సహించామని ఆయన తెలిపారు.

ఆపత్కాలంలో పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

గోల్నాక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 8 : పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాక క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చికిత్స పొందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.8.49లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

కమలానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్

గోల్నాక, మార్చి 8: స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం ఆమె కమలానగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. బస్తీలో చెత్త వ్యర్థాలు పేరుకుపోవడంతో వెంటనే పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. బస్తీలో కుక్కల బెడతతో పాటు వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తేగా వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్పొరేటర్ వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కవితా సంపుటి ఆవిష్కరణ

'కలం నాగళం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, మార్చి 8 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన ప్రముఖ రచయిత్రి రేడియో వ్యాఖ్యాత, ప్రభుత్వ హిందీ ఉపాధ్యాయురాలు తరుమెళ్ల కల్యాణి రచించిన కలం నాగళం పుస్తకావిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. పుస్తకావిష్కరణ సభకు వక్తలుగా ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న , బిక్కి కృష్ణ సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి వక్తలుగా విచ్చేసిన గోరెటి వెంకన్న మాట్లాడుతూ.. కవులు మబ్బుల్లో తెలిపోతారని, మనసున్న కవులు నిలిచిపోతారని అన్నారు. కల్యాణి కవిత్వంలో సారం ఉందని అన్నారు. పాత కవులు సాహిత్యాన్ని కూడా చదువాలని సూచించారు. ప్రపంచంలోని దుఖం పోయేందుకు కవిత్వం రాయాలన్నారు. అవార్డుల కుంటే మంచి సాహిత్యమే ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీరం సుందరరావు, రసారని సుందరరావు, శైలజ మిత్రా,భగీరథ, మంజుల సూర్య తదితరులు పాల్గొన్నారు.

చేతి రాత పోటీలలో విద్యార్థుల సత్తా

విద్యార్థులతో చైర్మన్ శ్యామ్ వెరా

జియాగూడ : చేతిరాతతో తలరాత మారుతుందని కూల్సుంపురా అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ మునావర్ అన్నారు. శనివారం రాష్ట్ర స్థాయి చేతి వ్రాత పోటీలను విద్యాశ్రీ హైస్కూల్ చైర్మన్ శ్యామ్ వెరా ఆధ్వర్యంలో స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్షర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమీ ద్వారా ప్రశాంస పత్రాలను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో వివిధ స్కూల్స్‌లలో సుమారు 12000 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా 180 మంది జియగూడ విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులు గెలిచారని తెలిపారు. కాంగ్రెస్ గ్రేటర్ యూత్ అధ్యక్షుడు కిరణ్ , డైరెక్టర్ సునీత శ్యామ్, నిర్వాహకులు మిర్జా పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్..

బాగ్ అంబర్ పేట మల్లికార్జున నగర్‌లో గల రోజ్ బడ్స్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కే శ్రీకాంత్‌రెడ్డి దీన్ని ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్ అండ్ మాథ్స్‌కు సంబంధించి ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు వైజ్ఞానిక రంగాలకు సంబంధించిన నమూనాల తయారు చేసే ప్రతిభను చాటారు. పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. – అంబర్ పేట, మార్చి 8

మాతృదేవోభవ పురస్కారాల బహూకరణ

జ్యోతి వెలిగిస్తున్న కొండ్రు పుష్పలీల తదితరులు

రవీంద్రభారతి, మార్చి8 : లేఖిని రచయిత్రుల వేదిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో మాతృదేవోభవ పురస్కారాల ప్రదానం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా మాజీ మంత్రి కొండ్రు పుష్పలీల, ప్రముఖ రచయిత పొత్తూరి విజయలక్ష్మి, విశిష్ట అతిథి డా.ఆలూరి విజయలక్ష్మి, డా.అమృతలత,దూరదర్శన్ ప్రొగ్రామ్ ప్రజెంటర్ విజయదుర్గ, లేఖిని అధ్యక్షురాలు విజయలక్ష్మి, అల్లూరి గౌరీలక్ష్మి తదితరులు హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి వివిధ రంగాలలో పనిచేసిన సంఘ సంస్కర్తలకు పురస్కారాలను ప్రదానం చేశారు. లేఖని అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ అవార్డులు బహూకరించడం అభినందనీయమని అన్నారు.

గౌలిగూడలోని ఆర్టీసీ హైదరాబాద్–1 డిపోలో నిర్వహించిన వివిధ రకాల పోటీల విజేతలతో డిపో మేనేజర్ బి.కృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ స్వాతి తదితరులు (సుల్తాన్ బజార్ మార్చి 8)

'మందాకిని గజల్ కావ్యం' సీడీ ఆవిష్కరణ

గజల్ ప్రక్రియలో సౌందర్యాత్మకత, భావుగత గొప్పగా ఉంటుందని వక్తలు అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ కవి కొరుప్రోలు మాధవరావు రచించిన 'మందాకిని గజల్ కావ్యం' ఆడియోఆల్బం ఆవిష్కరణ కార్యక్రమం ఆబిడ్స్ బొగ్గుల కుంట తిలక్‌రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో శనివారం జరిగింది. సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ల మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ సంపాదకులు వైఎస్ ఆర్ శర్మ, ఆయాచితం శ్రీధర్ ఆవిష్కరించి రచయిత రచనాశైలిని ప్రశంసించారు.

THE AJANTA CO-OP. HOUSING SOCIETY LTD.
Manohar Apartments, Osmania University Road, Vidyanagar, Hyderabad-500 044, Regd. No. 21042.

NOTICE Date: 08.03.2025

The General Body Meeting of the Ajanta CHS Ltd., Hyderabad will be held on **24.03.2025 at 9.00AM** at the seat of the Society. All the Members are requested to attend the Meeting positively to transact the following Agenda.

AGENDA
1. Welcome Address by the President.
2. To read out the minutes of the previous General Body Meeting for Information.
3. Approval of Consolidated Receipts and Payments for the Period from **01.8.24 to 31.01.25.**
4. Approval of Progress Report as on **31-01-2025** i.e., from **01-08-2024 to 31-01-2025.**
5. Report on Azam Land Issue.
6. Approval of Modified bye law's of the Society.
7. Any other Items with the permission of the Chair.
8. Vote of Thanks.

Note:-
1. In the absence of the Quorum the adjourned meeting will be held at **11.30 A.M.**
2. The Members are requested to intimate their change of Address if any.
3. As per amended TGCS. Act 1964 a Member who fails to attend two consecutive General Body Meetings shall be disqualified as a Member of the Society under Section 21(1)(G).

Sd/- **Narsimha Rao Deshpande,** President | Sd/- **Ch. Prabhakar** Vice -President | Sd/- **D.Prabhakar Rao,** Treasurer

THE ARYAN CO-OP. HOUSING SOCIETY LTD.
Manohar Apartments, Osmania University Road, Vidyanagar, Hyderabad-500 044, Regd. No. 21039.

Date: 08.03.2025

NOTICE

The General Body Meeting of the Aryan CHS Ltd., Hyderabad will be held on **24.03.2025 at 12.00 AM** at the seat of the Society. All the Members are requested to attend the Meeting positively to transact the following Agenda.

AGENDA
1. Welcome Address by the President.
2. To read out the minutes of the previous General Body Meeting for Information.
3. Approval of Consolidated Receipts and Payments for the Period from **01.08.2024 to 31.01.2025**
4. Approval of Progress Report as on **31-01-2025** i.e., from **01-08-2024 to 31-01-2025.**
5. Any other Items with the permission of the Chair.
6. Vote of Thanks.

Note:-
1. In the absence of the Quorum the adjourned meeting will be held at **11.30 A.M.**
2. The Members are requested to intimate their change of Address if any. further kindly funish the passport size photografor the purpose of membershif Regerter and ID Card.
3. As per amended T.G.C.S. Act 1964 a Member who fails to attend two consecutive General Body Meetings shall be disqualified as a Member of the Society under Section 21(1)(G).

Sd/- **V.R.Deshpande** President | Sd/- **K.Radha Krishna** Secretary | Sd/- **P.Kavitha Bhavani,** Treasurer

అన్నదానం

శీరామ్ నగర్ కాలనీలోని శ్రీ కాళీ వనాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ ఎస్ అశోక్ కుమార్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. – అబిడ్స్

సముద్రాల శ్రీదేవికి కవితా ప్రవీణ బిరుదు

రచయిత్రి శ్రీదేవిని సత్కరిస్తున్న సముద్రాల వేణుగోపాలచారి

రవీంద్రభారతి, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సుజానా ఆర్టిఫికేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో మహిళా శిరోమణి అవార్డు 2025 బహూకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి, కవయిత్రి, రచయిత్రి డాక్టర్ సముద్రాల శ్రీదేవి, ప్రముఖ సాహితీవేత్త రఘుశ్రీ, డా.ఎం.విజయలక్ష్మి, సంఘ సేవకుడు తులసి సత్యనారాయణ తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి మహిళా శిరోమణి అవార్డులు బహూకరించారు. రచయిత్రి డాక్టర్ సముద్రాల శ్రీదేవిని కవితా ప్రవీణ బిరుదుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాలాచారి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భంగా పలువురి మహిళా మణులకు అవార్డులతో సత్కరించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, నిర్వాహకులు రాజేశ్, సీహెచ్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు



గోల్కొండలోని రేతి గల్లీలో శనివారం రాత్రి ఏఆర్ బిల్డర్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌసర్ మోహినుద్దీన్, కార్పొరేటర్ నసీరుద్దీన్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం, మార్చి 8

మహిళలు సాధికారత సాధించాలి

గోల్నాక, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబర్ పెట్ డివిజన్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మహేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో న్యూ పటేల్ నగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై..మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు.

గుడిమల్కాపూర్ మార్కెట్‌లో..

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవంలో చైర్మన్ తలారి మల్లేశ్‌ముదిరాజ్

అబిడ్స్ : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రపంచ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్కెట్లో పనిచేసే మహిళా సిబ్బందిని చైర్మన్ తలారి మల్లేశ్ ముదిరాజ్ సన్మానించి మాట్లాడారు. వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎల్ శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

సమాజంలో సమానంగా ఎదగాలి

చార్మినార్, మార్చ్ 8: రోజుకు కొత్తగా పుట్టుకు వస్తున్న ఆధునిక సాంకేతికతో అన్ని రంగాల్లో పోటీ తత్వం పెరిగిపోతుందని ఫలక్‌నుమ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ హసీనా తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫలక్ నుమా డిగ్రీ కాలేజీ లో మహిళా సాధికారత, భద్రత అంశాలపై ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యకమాన్ని ఫలక్ నుమా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ హసీనా ప్రారంభించి మాట్లాడారు. సోషల్ ఇనిషియేటివ్స్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ద్విచక్ర వాహన డ్రైవింగ్‌లో శిక్షణ అందించామని సంస్థ సీఈఓ నాగరాజు తెలిపారు. సోషల్ ఇనిషియేటివ్స్ సీఈఓ జయ భారతి, మహిళా సాధికారత సెల్ కో ఆర్డినేటర్ జె. పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే అభివృద్ధి సాధ్యం

మహిళలతో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తదితరులు

కాచిగూడ : మహిళలతోనే దేశాభివృద్ధి అని అందుకు మహిళలందరూ ఏకతాటిపై ఉంటూ హక్కులు సాధించుకోవాలని లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ అవంతి రెడ్డి భీమిడి పిలుపునిచ్చారు. అంబర్పేట హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్, లైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం హర్రస్ పెంటలోని శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ అవంతి రెడ్డి హాజరై మాట్లాడారు.

సూపరింటెండెంట్‌కు సన్మానం

చార్మినార్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పేట్ల బుర్జ్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రజిని రెడ్డిని బహదూర్పున నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పులిపాటి రాజేశ్ కుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫలక్‌నుమా గురుకుల పాఠశాలలో..

చాంద్రాయణ గుట్ట : పాతబస్తీ ఫలక్‌నుమాలో ఉన్న గురుకుల పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ


గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి తదితరులు

సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరబాద్ కలెక్టర్ అనుదీప్ దురిషెట్టి తదితరులు గురుకుల పాఠశాల కు విచ్చేసి ఇక్కడి పిల్లలతో కలిసి సహ పంక్తి భోజనాలు చేశారు.

మహిళా అధికారులకు సన్మానం

మహిళా దినోత్సవంలో హనుమంతరావు

అంబర్ పేట : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బాగ్‌అంబర్ పేట డివిజన్ రామకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్‌లో మహిళా అధికారులను సన్మానించారు. మాజీ రాజ్య సభ సభ్యులు వి. హనుమంతరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబర్పేట సర్కిల్ ఏఎంఓ హెచ్ డాక్టర్ హేమలత, ఎస్సై మౌనిక లను సన్మానించారు.

మొక్కలు నాటిన నాయకులు

అంబర్ పేట : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గం హరితసేన ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డీడీ కాలనీలో మొక్కలు నాటారు. అంబర్‌పేటట నియోజకవర్గం హరితసేన అధ్యక్షుడు పోలే నిరంజన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

బీడీ కాలనీలో మొక్కలు నాటుతున్న ప్రతినిధులు

మెహిదీపట్నం: లంగర్ హౌస్ గోల్కొండ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న మహిళా సిబ్బందితో ఏసీపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ

సందర్భంగా ఏసీపీ సయ్యద్ ఫయాజ్ మహిళా సిబ్బందిని సన్మానించారు.

మహిళా పోలీసులకు సన్మానం

గోల్నాక: అంబర్ పేట మహిళా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని శనివారం స్వచ్ఛంద సంస్థ సేవా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కాచిగూడ : పురుషులతో సమా నంగా

సమావేశంలో పాల్గొన్న మహిళలు

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఉస్మానియా డీన్ బి.విజయలక్ష్మి అన్నారు. బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు.

మహిళల పోరాట ఫలితమే ..

నవ్య సాహితీ సమితి నాటక సమితిల సంయుక్తాధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోగల

ఫర్ ఆల్ విమెన్ అండ్ గర్ల్స్ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది – అబిడ్స్

మహిళా పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్స

మహిళలను సత్కరిస్తున్న వక్తలు

వాన్ని పురస్కరించుకుని శనివారం వివిధ రంగాలలో రాణిస్తున్న డాక్టర్ ముక్తేవి భారతి, జి.వసుంధర, డాక్టర్ కామిశెట్టి గోదాలక్ష్మి లను వక్తలు డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఫణీంద్ర, గౌరీశంకర్, వేమరాజు సత్కరించారు.

మహిళా ఉద్యోగుల అభ్యున్నతికి కృషి

తెలుగు యూనివర్సిటీ : సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం ఉత్తమ మహిళా ఉద్యోగులను సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభానీ, మార్కెటింగ్ జీఎం ఎస్.వి రాజశేఖర్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ భాస్కర్ పాల్గొని ఘనంగా సత్కరించారు.

అబిడ్స్ : అంతర్జాతీయ మహిళా దినోత్స

మహిళ దినోత్సవంలో పాల్గొన్న మాధవీలత

వాన్ని పురస్కరించుకుని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సరికొత్త ఆవిష్కరణలు చేపట్టింది. మహిళలు ఎలాంటి భయానికి లోను కాకుండా వైద్య సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

సుల్తాన్‌బజార్ : మహిళలను ప్రోత్సహించా

కార్యక్రమంలో మాట్లాడుతున్న హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద

ల్సిన అవసరం ఉందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సురేపల్లి నంద పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం మైదిపట్నం ఆసిఫ్ నగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే ను కలిసి మంచినీటి సమస్యలపై ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. – మెహిదీపట్నం, మార్చి 8

ఐకమత్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

ఆరెకటిక ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

జియాగూడ, మార్చి 8: తెలంగాణ రాష్ట్ర ఆరే కటిక సంఘం నాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ నాయకత్వంలో జియాగూడ ఏకే భవన్‌లో ఆరెకటిక ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా చేకోలేకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేవలం కుల సంఘం సమావేశం అయినప్పటికీ రాజకీయ పార్టీలకు అతీతంగా కుల అభివృద్ధికి ఐకమత్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఓ నిండు సభలో సీఎం ఆరికటికల అభివృద్ధి గురించి సంబంధిత కుల నాయకుడైన శ్రీనివాసును కుల సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించడం గొప్ప శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 11వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రులతో కులం యొక్క సమస్యలపై చర్చించడానికి సమావేశం నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి కుల బంధువులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పేరుపేరునా కోరారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తమ బాధ్యతను గుర్తెరిగి ఈ సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని మరి మరి కోరారు. 11వ తేదీన జరగనున్న సమావేశానికి కొందరు పార్టీ మీటింగుగా రంగు పూస్తున్నారని, అది కేవలం తమ కులానికి సంబంధించిన సమావేశం గా గుర్తించాలని పేర్కొన్నారు. అంతే గాక తన వ్యక్తిగత రాజకీయ అవసరాలకు ఈ సమావేశానికి ఎలాంటి ముడి లేదని స్పష్టత ఇచ్చారు. ఐదు ప్రధాన డిమాండ్లతో 11వ తేదీ సమావేశాన్ని విజయవంతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుల బంధువులు జంటలుగా వస్తే బాగుంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కులాభివృద్ధిని ఆకాంక్షించే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సమావేశానికి తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జియాగూడ